


వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 274
గురువారం | 09 మే 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

క్లైమాక్స్‌కు వచ్చిన ప్రచార పర్వం

# 2 రోజులే ఇంకా..





వివరాలు 2లో..

నాలుగో దశ సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడింది. మే 13వ తేదీ ఉదయం 7 గంటలనుంచి పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అయితే రెండు రోజులు ముందుగానే శనివారం 11వ తేదీ సాయంత్రం 5గంటలకు ప్రచారం ముగియనుంది. ఈ క్రమంలో ఎన్నికలకు 48 గంటల ముందునుంచే అధికారులంతా అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. సున్నిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు గురువారం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి జిల్లా ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం మరోమారు అధికారం కోసం గట్టి ప్రయత్నాలే చేస్తోంది. ఇదిలా ఉండగా విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్ కూడా హెూరా హెూరీ తలపడుతోంది. అన్ని పార్టీలు బూత్ స్థాయి కమిటీల ద్వారా ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టాయి. చేసింది గోరంత.. ప్రచారం కొండంత అన్న చందంగా అన్ని పార్టీలు సోషల్ మీడియాను విరివిగా వాడుకుంటున్నాయి. అద్భుతాలు జోడించి అవాస్తవాలను ప్రచారం చేస్తూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నాయి.. - వరంగల్ వాయిస్, వరంగల్

- 11వ తేదీ సాయంత్రానికల్లా ప్రచారానికి తెర..
- హెూరాహెూరీగా తలపడుతున్న పార్టీలు
- ప్రారంభమైన ఇంటింటి ప్రచారాలు
- హల్ చల్ చేస్తున్న సోషల్ మీడియా
- అద్భుతాలు జోడించి అవాస్తవాల ప్రచారం
- సున్నిత ప్రాంతాలపై సీఈసీ ప్రత్యేక ఫోకస్



## 'గుజ్జుల'తరుపున నామినేషన్

వరంగల్-నల్గొండ-ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తరుపున ఒక సెట్టు నామినేషన్‌ను గురువారం మధ్యాహ్నం నల్గొండ కలెక్టరేట్ కార్యాలయంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. -వరంగల్ వాయిస్, వరంగల్

## బీఆర్ఎస్‌లోనే ముస్లింలకు ప్రాధాన్యం

మోడీ, రేవంత్ ఇద్దరూ ఒక్కటే

మాజీ హెూంమంత్రి మహ్మద్ అలీ



8లో




8 లో..


## మన వరంగల్ అభివృద్ధి.. మన ఓటుతోనే సాధ్యం

భవిష్యత్తు కోసం రూపొందించిన ప్రణాళిక

మీట్ ది ప్రెస్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య

# రెండు రోజులే ఇంకా..

## క్లైమాక్స్‌కు వచ్చిన ప్రచార పర్వం



**11వ తేదీ సాయంత్రానికల్లా ప్రచారానికి తెర**

**హెూరాహెూరీగా తలపడుతున్న పార్టీలు**

**ప్రారంభమైన ఇంటింటి ప్రచారాలు**

**హల్ చల్ చేస్తున్న సోషల్ మీడియా**

**అద్భుతాలు జోడించి అవాస్తవాల ప్రచారం**

**సున్నిత ప్రాంతాలపై సీఈసీ ప్రత్యేక ఫోకస్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణతోపాటు మరో 14 రాష్ట్రాలు, పలు కేంద్ర పాలిత ప్రాంతాలకు నాలుగో విడతలో భాగంగా ఈ నెల 13 న ఎన్నికలు జరుగనున్నాయి. వీటన్నింటిలో తెలుగు రాష్ట్రాలు ఎంతో సున్నితమైనవిగా కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) గుర్తించింది. దీంతో ఆయా ప్రాంతాల్లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. ఎన్నికల నిర్వహణకు ముందు 48 గంటలు ఎంతో కీలకమైనవని, 24 గంటలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలంటూ పేర్కొంది. హింసకు ఏ మాత్రం అవకాశం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని సీఈసీ తెలిపింది. ప్రత్యేకించి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితంచేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా పెట్టాలన్నారు. ప్రత్యేకించి సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం ఎండలు, వడగాల్పులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఏమాత్రం ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్యూలైన్లు అన్ని షామియానాలతో కవర్ అయ్యేలా చూడాలని, ఓటర్లు కూర్చునేందుకు క్యూలైన్లలో బెంచీలను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి తాగునీరు, ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స సేవలను అందుబాటులో ఉంచాలని సీఈసీ ఆదేశించింది. ఓటు వేయడం సామాజిక బాధ్యత అనే విషయాన్ని ఎస్ఎంఎస్, సోషల్ విరీడియా ద్వారా తెలియజేస్తూ, ఓటర్లను చైతన్య పరుస్తూ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

### ప్రచారానికి తెర..

లోక్ సభ ఎన్నికల ప్రచారానికి మరో రెండు రోజులే గడువుంది. మే 13న పోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో మే 11వే తేదీ సాయంత్రం 5గంటలకు ప్రచారానికి తెర పడనుంది. అదే విధంగా ఎన్నికల సందర్భంగా 48 గంటలపాటు మద్యం అమ్మకాలను కూడా సీఈసీ నిషేధించింది. శనివారం సాయంత్రం నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు మద్యపానం అమ్మకాలను నిలిపివేసింది. ఎన్నికలకు 48 గంటల ముందు నుంచే అధికారులంతా అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఇప్పటికే అన్ని పార్టీల లీడర్లు కాలికి బట్ట కట్టకుండా ప్రచారంలో తలమునకలయ్యారు. అయితే అన్ని పార్టీలు తాము గెలిస్తే ఏం చేస్తామన్న విషయాన్ని పక్కన బెట్టి ఎదుటి పార్టీలపై ఎదురు దాడికి దిగుతున్నాయి. దీంతో ప్రజల్లో అయోమయ పరిస్థితి నెలకొంది.

### హెూరాహెూరీ ప్రచారం..

విజయమే లక్ష్యంగా అన్ని పార్టీలు ఓటర్ల వేటలో పడ్డాయి. పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రచారం చేయడం సాధ్యం కానందున బూత్ కమిటీలకే పోలింగ్ బాధ్యతలను అప్పగించారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీలు బృందాలను ఏర్పాటు చేసి వార్డుల వారీగా వివరాలు సేకరిస్తున్నాయి. ఓటర్ల జాబితా ప్రకారం ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు వేయమని కోరుతున్నారు. ఓ రకంగా ఇంటింటి ప్రచారం మొదలయ్యిందనే చెప్పవచ్చు. ఉదయం 9 గంటలకే సూర్యుడు సుర్రుమనిపిస్తుండడంతో అంతకు ముందుగానే గుంపులు, గుంపులుగా వెళ్లి ఇంటి తలుపులు తడుతున్నారు. జాబితా ప్రకారం ఓటర్లు ఉన్నారా.. లేరా? అని ఆరా తీస్తున్నారు. ఒకవేళ ఇల్లు మారితే ఎక్కడుంటున్నారు? వారి చిరునామా, ఫోన్ నంబర్లు సేకరిస్తున్నారు. అయితే తరచూ ఇళ్లు మారే వారి అడ్రస్ తెలుసుకోవడం కత్తిమీద సాములా మారుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వారి కోసం కార్యకర్తలు ఇంటి యజమానులు, చుట్టుపక్కల వారి నుంచి సమాచారం సేకరిస్తున్నారు. వారు ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లి వారిని కలుస్తున్నారు. పోలింగ్ రోజు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నారు.

### సోషల్ మీడియా హల్ చల్..

దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఏ పార్టీకి ఓటేస్తారు, ఎవరిని గెలిపిస్తారన్నది జూన్ 4న తేలనుంది. అయితే ప్రచారంలో మాత్రం గతానికి భిన్నంగా సోషల్ మీడియా హల్ చల్ చేస్తోంది. ఇందులో బీజేపీ ముందువరుసలో ఉందని చెప్పవచ్చు. దేశంలో మోడీని అవతారపురుషుడిగా కీర్తిస్తూ..గత పాలకులంతా పాపులుగా చిత్రీకరించి ప్రచారం చేస్తున్నారు. సోషల్ విరీడియాలో నిత్యం ప్రధాని నరేంద్ర మోడీ తుమ్మినా, దగ్గినా అదో విజయంగా ప్రచారం సాగుతోంది. ఆయన అనేక విజయాలు సాధించినట్లు చెప్పుకొస్తున్నారు. మోడీ వచ్చిన తర్వాతే దేశం దశదిశ మారిందన్న ప్రచారం సాగుతోంది. అలాగే ఆయన మాత్రమే దేశాన్ని ఉద్ధరించగలడన్న ప్రచారం వైరల్ గా మారింది. భారత్ కోసం పుట్టిన వరపుత్రుడని ప్రచారం చేస్తున్నారు. ఏ దేశం వెళ్లినా..ఏ దేశాధినేతతో మాట్లాడినా.. ఏద్కెనా శంకుస్థాపన చేసినా..ఏ ప్రారంభోత్సవం చేసినా ఆహా ఓహెూ అంటూ పుంఖానుపుఖాలుగా ప్రచారాలు వస్తున్నాయి.

### దేశం అప్పులకుప్ప..

నిజానికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ దేశాన్ని అప్పులకుప్పగా మార్చేసిందని ప్రచారం చేయడంలో కాంగ్రెస్, బీఆర్ ఎస్ లు వెనుకబడిపోయాయి. బీజేపీ ప్రభుత్వం గడిచిన 9 ఏండ్లలో ఏటా సగటున రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఫలితంగా 68 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో తీసుకొన్న అప్పుల కన్నా కేవలం తొమ్మిదేండ్ల మోడీ పాలనలో తీసుకొన్న అప్పులే ఎక్కువయ్యాయి. ఎడాపెడా అప్పులు చేసిన ఘనత నరేంద్ర మోడీదేనన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై పన్నులు, సెస్సుల రూపంలో ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు సహా 18 మెగా ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.5 లక్షల కోట్ల అంచనా ఖర్చుతో పునాదిరాళ్లు తమ పేర్లతో వేసుకొన్నారు. వాటికి పెట్టుకొన్న గడువు కూడా తీరిపోయింది. ఒక్క తట్టెడు మట్టితీసిన పని కూడా జరగ లేదన్న విమర్శలను ప్రతి పక్షాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యాయి. రూ.80 లక్షల కోట్ల అప్పు సంగతి దేవుడెరుగు.. ఏటా రూ.3 లక్షల కోట్లు పెట్రో బాదుడుతోనే వసూలు చేస్తున్నారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నా..పట్టించుకోవద్దన్న సూత్రాన్ని అవలంబిస్తున్నారు. ఎదురుదాడి చేస్తున్నారు. రాష్ట్రాల్లో అభివృద్ధి అంతా తమ చలువేనని చాటుకుంటున్నారు. సిగ్గూఎగ్గూ లేకుండా ప్రజలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారు. దీనికి చరమగీతం పాడకుంటే నష్టపోయేది ప్రజలే. ప్రజలు దీనిని నిరసించాలి. ఎక్కడికక్కడ నిలదీయాలి. సోషల్ విరీడియా విష ప్రచారాలను పసిగట్టాలి. ఎదురుదాడి ప్రారంభించాలి. వాటిని తిప్పికొట్టాలి. అప్పుడే ప్రజలు విజయం సాధిస్తారు.





వరంగల్ వాయిస్, ఫైల్ ఫోటో..

# వీసీ అక్రమాలపై పీఎస్‌కు ఫిర్యాదు

## టీచర్లపై పక్షపాత వైఖరికి నిరసనగా ఆకుట్ బైకాట్

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ గత మూడేళ్లుగా ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తూ, వ్యక్తిగత కక్షలకు పాల్పడుతూ, టీచర్లపై పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తూ, అక్రమ నియామకాలు చేస్తూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి విశ్వవిద్యాలయ అభివృద్ధిని పదేళ్లు వెనుకకు నెట్టారని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యునివర్సిటీ టీచర్స్ (ఆకుట్) సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారి ఒక ప్రకటనలో ఆరోపించారు. అందుకే ఇటీవల జరిగిన రిటైర్ మెంట్ సన్మాన కార్యక్రమాన్ని ఆకుట్ బైకాట్ చేసిందన్నారు. గతంలో చరిత్ర, తెలుగు, ఇంగ్లీష్, బాటనీ, ఎడ్యుకేషన్, ఇతర విభాగాల్లోని టీచర్లు పదవీ విరమణ పొందితే వారికి కనీస సన్మానాలు కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీని వదిలి వెళ్లే సమయంలో చేసే సన్మానాలను చూసి అందరూ నవ్వుకుంటున్నారన్నారు. గతంలో ఎవరైనా టీచర్లు రిటైర్ అయితే ఆ నెల చివరిలో సన్మానం చేసి ఆ టీచర్ కు రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ ఇచ్చేవారని గుర్తు చేశారు. కానీ రమేష్ వైస్ ఛాన్సలర్ అయినప్పటి నుంచి టీచర్లపై తనకున్న వ్యక్తి గత కక్షలను ప్రదర్శిస్తూ కొందరికి సన్మానాలే చేయలేదని విమర్శించారు. కనీసం సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్ కొరకు అర్హత ఉన్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించకుండా ఆ టీచర్లు రిటైర్ అయ్యే వరకు చూసి, తాను మాత్రం రిటైర్ కాక ముందే అక్రమంగా ఇంటర్వ్యూలు పెట్టుకొని ప్రమోషన్ పొందారని ఆరోపించారు. ప్రొఫెసర్ తాటికొండ రమేష్ సన్మానాలకు పిలిస్తే కూడా రాని పరిస్థితుల్లో టీచర్లు ఉన్నారంటే దీన్ని బట్టి టీచర్లకు ఆయన చేసిన అన్యాయం అర్థం చేసుకోవచ్చన్నారు. కనీసం రిటైర్ అయిన టీచర్లకు రావాల్సిన ఎరియర్స్ ఇవ్వకుండా తన చుట్టూ వారిని తిప్పించుకుంటున్నారని ఆరోపించారు. ప్రొఫెసర్ గా ప్రమోషన్ పొందిన టీచర్లకు ఇప్పటి వరకు ఎటువంటి ఎరియర్స్ ఇవ్వని కేయూ వీసీ టీచర్ల వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నారని మండి పడ్డారు. అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతికి సంబంధించిన ఏరియర్స్ నాలుగు నెలల్లో నాలుగు వాయిదాల్లో ఇస్తానని ప్రగల్భాలు పలికి కొందరు టీచర్లకు మాత్రమే ఎరియర్స్ ఇచ్చి, సీనియర్లు, జూనియర్లు అని లేకుండా మిగితా కొందరికీ పాలన పదవులు అప్పచెప్పి తన పక్ష పాత వైఖరిని ప్రదర్శించారని విమర్శించారు. డీసీలు లేకుండా చేసిన బదిలీలు, నియామకాలు చెల్లుబాటు కావని, తన ఇష్టారాజ్యంగా బదిలీలు, నియామకాలు చేస్తూ టీచర్లను మనో వేదనకు గురిచేస్తున్నారని వీటన్నింటిపై చర్యల గురించి ప్రిన్సిపాల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేశామన్నారు.

# మంగళగిరి నియోజకవర్గంలో.. మనోళ్ల ప్రచారం

## లోకేష్‌కు ఓటేయాలంటూ కరపత్రాల పంపిణీ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ అండర్ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన టీడీపీ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న పద్మశాలి కుల బాంధవులను నేరుగా కలుస్తూ లోకేష్ బాబు విజయానికి అందరూ సహకరించాలని కోరారు. తను కూడా ఒక పద్మశాలి బిడ్డగా పరిచయం చేసుకొని ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో గత పది రోజులుగా నిర్విరామంగా గడపగడపకు తిరుగుతూ టీడీపీ విజయం అనివార్యంగా ప్రజలకు వివరించుకుంటూ ఓటు అడుడుతున్నారు. అందులో భాగంగా ఈ రోజు 8, 9వ వార్డుల్లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో చిలువేరు రవీందర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ర్యాలీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపే ధ్యేయంగా కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్తిస్తూ 5వ డివిజన్ లోని భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండగ సాగర్, నారాయణ గిరి, రాజు, కిరణ్, అరవింద్, రాము, భార్గవ్, సాయి, ప్రభాకర్, సమ్మన్న, అజిత్, లాలు, మహిళా అధ్యక్షురాలు లతా, శ్రీముఖి, సమత, మౌనిక, ప్రవళిక, రవళి, పద్మ, రమ, యామిని, అరుణ, ఎల్.రజిత, శారద, అనిత, శ్రీలత, సుధా, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి వసతులు కల్పించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు పైన నమోదవుతున్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించడానికి ప్రతి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్ స్టేషన్లలో కూలర్లను ఏర్పాటు చేయాలని పీఆర్టీయూ నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఈనెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల సిబ్బందిని పోలింగ్ స్టేషన్లకు తీసుకువెళ్లే వాహనాలు ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, రిసిప్షన్స్ సెంటర్లలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో, పోలింగ్ స్టేషన్ లలో తప్పనిసరిగా కూలర్లు, చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా, ఉద్యోగ, ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ అదే రోజు అందజేసే లాగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎన్నికల సిబ్బందికి తిరుగు ప్రయాణంలో సొంత ప్రాంతాలకు వెళ్లే విధంగా వాహనాల సౌకర్యం కల్పించాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో గురువారం లోక్ సభ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పనుల వద్ద ప్రజలను కలిశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని వివరించారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు ఉన్నప్పుడే మన ప్రాంత అభివృద్ధి కోసం పార్లమెంట్‌లో మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్, కార్యదర్శి రావుల కిషన్, మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు, మాజీ ఉప సర్పంచ్ కిన్నెర మని, సీనియర్ నాయకులు సంఘని వేణు, గోనెల శరత్, యూత్ నాయకులు దురశెట్టి రేవంత్, నారగాని రాకేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు దుప్పటి మొగిలి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొడిశాల రంజిత్, నాగవెల్లి శ్రీనివాస్, దుప్పటి రమేష్, రామ్ చందర్, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీకి మళ్లీ అధికారం ఇస్తే నియంతృత్వ పాలనే

### రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం
### కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** పదేళ్ల ప్రధాని మోడీ పాలనలో హిందూ, ముస్లిం ప్రజల మధ్య వైషమ్యాలను పెంచుతూ మూడోసారి తమకే దేశంలో అధికారం కావాలని కోరుతున్న బీజేపీకి మళ్లీ అధికారమిస్తే నియంతృత్వ పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ, సీపీఎం నాయకులు రాజ్ కుమార్, బందు సాయిలుతో కలిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ మాట్లాడారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోల్, డిజిల్ ధరలతో పాటు నిత్యావసర సరుకుల ధరలను ఎందుకు కట్టడి చేయలేదని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం మణిపూర్ లో మహిళలను అవహేళన చేస్తూ రోడ్లపై తిప్పిందని, అంతేకాకుండా అనేక మందిపై అత్యాచారాలు జరిపించి హత్యలు చేయించిందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలోకి రావడానికి ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, రైతులు ఆదాయం రెడ్డింపు చేయడం, నల్లధనాన్ని పలికి తీయడం, ఇల్లు లేని పేదలకు సొంతిల్లు నిర్మాణం ఇలాంటి హామీలు ఇచ్చి కేంద్రం పదేళ్ల కాలంలో విస్మరించిందని ఆరోపించారు. ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించి, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా లోక్ సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజా సంపాదన మొత్తం ప్రైవేటుపరం చేస్తూ దేశాన్ని సంక్షోభాన్ని గురిచేస్తుందని సీపీఐ, సీపీఎం నాయకులు బంద్ సాయిలు, రాజ్ కుమార్ ఆరోపించారు. సీపీఐ, సీపీఎంల మద్దతు తెలుపుతున్న ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధికార ప్రతినిధి చిందం రవి, అయ్యన్ టీయూసీ మండల అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్, నాయకులు వరదరాజు, వల్పదాసు రాము, ఎండీ సాదిక్, కమ్యూనిస్టు నాయకులు అనుకారి అశోక్, ఎండీ ఉస్మాన్, రమ, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ శాతాన్ని పెంచుదాం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏవీవీ జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో I VOTE FOR SURE కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కన్జ్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అధ్యక్షుడు ఠాగూర్ రతన్ సింగ్ విచ్చేసి యువతను ఉద్దేశించి మాట్లాడారు. వరంగల్ పట్టణంలో గత అసెంబ్లీ ఎలక్షన్లలో ఓటింగ్ శాతం చాలా తక్కువగా నమోదైందని, 25 శాతం ఓట్లు వచ్చిన వ్యక్తులు 75 శాతం ఓటర్లపై ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉంటుందని, కాబట్టి, ముఖ్యంగా యువత, బీజినెస్ పీపుల్ ఈ నెల 13న తప్పనిసరిగా ఓటు వేసి నిజాయితీ గల నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసారం గత 15 రోజులుగా పట్టణంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని “అందరూ ఓట్లు వేయండి, వేయించండి, వరంగల్లు పట్టణంలో పోలింగ్ శాతాన్ని పెంచుదాం” అని వలంటీర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు సెల్ఫీ పాయింట్ దగ్గర సెల్ఫీలు దిగి తమ ఉత్సాహాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ అవేర్నెస్ బాధ్యులు బండ కాళిదాస్, కే.విజయ రావు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, సీనియర్ వలంటీర్లు శివరామకృష్ణ, సాయి, నిజాముద్దీన్, వెన్నెల పాల్గొన్నారు.

## అరూరి రమేష్‌ను గెలిపించాలి

### బీజేపీ నేత పెసరు విజయచందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్ లోక్ సభ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం పరకాల రూరల్ మండలం కామారెడ్డిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనుల వద్ద ఉపాధి కూలీలను కలిసి బీజేపీ నేత పెసరు విజయచందర్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలన్నారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 61, 62వ బూత్ అధ్యక్షులు కోరే సురేష్, తండ కుమారస్వామి ,సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర చక్రపాణి, జిల్లా మెడికల్ కన్వీనర్ కాసగాని రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు జన్ను లింగయ్య, ఓబీసీ మోర్చా కార్యదర్శి దానం ఓదెలు, బీజేవైఎం నాయకులు కాసగాని సాయి కుమార్, బీజేవైఎం నాయకులు తడుక సురేష్, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ ప్రమోద్ కుమార్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం

### రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఆయన చెప్పారు. గురువారం వరంగల్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ తరపున ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్ల పాటు పాలించినా దేశానికి చేసిందేమీ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో టెర్రరిజం, నక్సలిజం పూర్తిగా తగ్గిపోయాయన్నారు. తెలంగాణలో 14 నుంచి 15 సీట్లు గెలుస్తామని, మూడోసారి కూడా మోదీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అన్ని రంగాలను అభివృద్ధి చేశామని, చేయాల్సింది ఇంకా ఎంతో ఉందన్నారు. అమలు కానీ, హామీలతో కాంగ్రెస్ పార్టీ మోసం చేయాలని చూస్తోందని, ఓటర్లు అప్రమత్తంగా ఉండి ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైరఅయ్యారు. తెలంగాణ, వరంగల్ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని మోడీ లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. సుస్థిర పాలన అందించే సత్తా బీజేపీకే ఉందన్నారు. వరంగల్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు.

# ఇండియా కూటమిని గెలిపిద్దాం



## సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కలపల్లి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీపీఐ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థిగా వరంగల్ లోక్ సభకు పోటీ చేస్తున్న కడియం కావ్య గెలుపును మతతత్వ శక్తులు, దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కలపల్లి శ్రీనివాసరావు. అన్నారు. కడియం కావ్య విజయం కాంక్షిస్తూ గురువారం వరంగల్ నగరంలోని పలు వార్డులలో సీపీఐ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, పదేళ్ల మోడీపాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని విమర్శించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. మతతత్వ, కార్పొరేట్ పార్టీలను తెలంగాణలో అడుగుపెట్టనీయబోవని అన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంటు సాక్షిగా బీజేపీ ప్రభుత్వం తెస్తుంటే పరోక్షంగా సహకరించిన బీఆర్ఎస్ కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, 20 సంవత్సరాల దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టారని ఆరోపించారు. కడియం కావ్య గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ప్రతి బూత్ లోని ఓటర్లను కలిసి మోడీ నిరంకుశ పాలనపై చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే బాష్ మియా, నాయకులు తాళ్లపల్లి జాన్‌పాల్, సువర్ణ, రాజు పాల్గొన్నారు.

# ద్రోహులను ఓడించండి

## నిఖార్సైన ఉద్యమకారులను గెలిపించండి

## మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పులో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ తూర్పు ఇంచార్జి నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో 24, 25, 28, డివిజన్లకు సంబంధించిన బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్ గురువారం పోచమ్మ మైదాన్ జంక్షన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎంపీ ఎలక్షన్ ఇంచార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఈ విధంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ వరంగల్ ఎంపీ ఎన్నిక తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారుడికి, ద్రోహులకు మధ్య జరుగుతున్న ఎన్నిక అని అన్నారు. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రానున్న రోజులు అన్ని బీఆర్ఎస్ పార్టీవే అని ధీమా వ్యక్తం చేశారు. అంతే కాకుండా, ఈ కష్ట సమయంలో పార్టీ కోసం కష్ట పడుతున్న ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత బీఆర్ఎస్ పార్టీదేనని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కొత్తగా మళ్లీ మోసం చేయాలని జనంలోకి వస్తున్నారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జనాలను మళ్లీ మోసం చేయాలని చూస్తే జనం తిరుగబడి బుద్ధి చెప్పే రోజు ఈనెల 13న ఆసన్నం అయిందని జోస్యం చెప్పారు. ప్రజలందరూ సుధీర్ కుమార్ కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్టు శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మాసూద్, స్థానిక కార్పొరేటర్ బస్వారాజు శిరీష శ్రీమాన్, హరి రమాదేవి, అచ్చ విద్యాసాగర్, టి.రమేష్ బాబు, గోరంట్ల మనోహర్, సోను, అప్పారాజు రాజు,డివిజన్ ఇంచార్జులు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు ఖాయం



**వరంగల్ వాయిస్, పరకాల :** శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ గురువారం పరకాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ఇంత తొందరగా విఫలమైన ప్రభుత్వాన్ని నేను చూడలేదని, ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు తెలిపారు. గ్రామాల్లోకి వెళ్లినప్పుడు బీఆర్ఎస్ కే ఓటేస్తామంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేం తెచ్చిన పనులు పూర్తి చేస్తే చాలు, నాయకుల కన్నా ఎక్కువ ప్రజలు మా వైపే ఉన్నారు. డా.సుధీర్ కుమార్ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలుస్తారనే ధీమాను చల్లా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఉచిత బస్సు పథకంలో ఆర్టీసీకి బాకీ ఉన్నారని అన్నారు. రేవంత్ రెడ్డి కి హామీలు అమలు చేసే చిత్తశుద్ధి ఉంటే ప్రమాణాలు ఎందుకు, దమ్ముంటే హరీష్ రావు సవాల్ ను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండి సారంగపాణి, దుంపేటి నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, మాజీ సర్పంచులు వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆదేశానుసారం 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మావురాపు గీత విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి కాంగ్రెస్ చేతిలో మోసపోవద్దు

## కార్పొరేటర్ మరుపల్లి రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రాంత ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఒకసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి అన్నారు. 40వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పూజారి విజయ్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని ఓటర్ల ఇండ్లలోకి వెళ్లిన కేసీఆర్ గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంత ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల అమలు తీరును బేరీజు వేసు కోవాలన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలపై ప్రజలు విరక్తి చెంది బీఆర్ఎస్ పార్టీ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలిపించడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ నియోజకవర్గ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ, కార్యదర్శి వనం కుమార్, నాయకులు కోరే కృష్ణ, అంకం దేవానంద్, మరుపల్ల గౌతమ్, సాదుల రంజిత్, పోలపాక రాజన్ బాబు, కళ్యాణ వెంకటేశ్వర్లు, గజ్జి సాంబయ్య, శక్తి మోహన్, కుండే రాజు, గోనె మధు, పోలెపాక మల్లేశం, ఎండీ వహీదా, కొలుపుల చంద్రకళ, ఆవునూరు సునీత, చీర రమేష్, కుందె క్రాంతి, చింతపట్ల ప్రశాంత్, పాల రంజిత్, మంద నవీన్, వేల్పుగొండ నర్సింగం, మంద బాబు, వేల్పుగొండ రంజిత్, నరిగె సదానందం, సామల బాబు, మాటేటిసారయ్యలు ఉన్నారు.

# మండుటెండలో మంటలార్పిన ఎస్సై



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మైలారం గ్రామ శివారులోని అమ్మిరెడ్డి–సుధాకర్ రెడ్డి మొక్కజొన్న చేనులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వ్యాపించి మక్కజొన్న పొరుక అంటుకొని సుమారు 10 ఎకరాల వరకు అంటుకోగా వెంటనే శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ సాధన్, చుట్టు పక్కల రైతులు సంఘటన స్థలాన్ని చేరుకొని పచ్చి పొరకల సహాయంతో మంటలార్పారు. రైతులకు ఎలాంటి నష్టం జరగలేదు. ఎస్సై ప్రమోద్ కుమార్, కానిస్టేబుల్ సాధన్ చేసిన పనికి చుట్టు పక్కల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# సీపీఐ శ్రేణుల ప్రచారం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాజీపేటలో మార్కెట్ ఏఆర్ఆర్ కాలనీ, వైఎస్సార్ కాలనీలో సీపీఐ శ్రేణులు ప్రచారం చేశారు. ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కలపల్లి శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఐ రాష్ట్ర కార్యక సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,మండల కార్యదర్శి మునగాల భిక్షపతి, మాలోతు శంకర్ నాయక్, వేల్పుల సారంగపాణి, దీన, పూర్ణచందర్, రాజమణి, కొట్ట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, కాటారం :** జాతీయ ఓవర్సీస్ స్కాలర్ షిప్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని ఎటూరు నాగారం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్) గుగులోత్ దేశపతి నాయక్ తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి విదేశాల్లో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్ డీ, పోస్టు రీసెర్చ్ కార్యక్రమాలను చేయడానికి విద్యార్థులు ఈ స్కీం కింద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం



**వరంగల్ వాయిస్, మల్హర్ :** సంత్ సేవా లాల్ మహా రాజ్ ఎస్టీ విభాగం జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత, మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన లకావత్ సవేందర్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం అవార్డు గ్రహీత సవేందర్ మాట్లాడుతూ శ్రీధర్ బాబు స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు చేపట్టానని, తనకు అవార్డు రావడానికి కృషి చేసిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధ కృష్ణ, భూపాలపల్లి జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ అధ్యక్షులు ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** స్థానిక మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డు ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి సామల రాజు లోక్ సభ ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఎనిమిదో వార్డులో బీఆర్ఎస్ పార్టీ గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ఓటర్లు ప్రచారంలో భాగంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంచార్జి సామల రాజు గడపగడపకు డాక్టర్ సుధీర్ కుమార్ కు ఓటు వేయాలని జోరుగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, కృష్ణమూర్తి, శ్యామ్, మంజుల, సారయ్య, సంతోష్, గణేష్ పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జరిమాన

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడ్డ ముగ్గురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.2000 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.శ్రీధర్ తెలిపారు.

## దేశ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** గత పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొప్పుల, గంగిరేని గూడెం, కాట్రపల్లి, ప్రగతి సింగారం, పత్తిపాక, మాందారి పేట, గట్ల కానిపర్తి గ్రామాలలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని మాట్లాడుతూ బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామని, రాజ్యాంగాన్ని మారుస్తామన్న పార్టీకి ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు కటంకూరి నరసింహారెడ్డి, ఎస్ఎస్ఆర్ సంపత్ రావు, మాజీ సర్పంచులు అబ్బు ప్రకాశ్ రెడ్డి, గోలి మాధురి మహేందర్ రెడ్డి, సామల మధుసూదన్, ఎంపీటీసీ బాసని చంద్రప్రకాష్, గజ్జి ఐలయ్య, నాయకులు చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, కొమ్ముల భాస్కర్, ఎండీ వలీ హైదర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల స్టార్ క్యాంపెనర్‌గా వినోద్ లోక్ నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో మహబూబాబాద్ లోక్ సభ యువజన కాంగ్రెస్ ఎన్నికల స్టార్ క్యాంపెనర్ గా వినోద్ లోక్ నాయక్ ను నియమిస్తూ భారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇది వరకే తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమింపబడిన వినోద్ లోక్ నాయక్, మహబూబాబాద్ లోక్ సభలో పార్టీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ కు చేస్తున్న విస్తృత ప్రచారాన్ని గుర్తించి, మహబూబాబాద్ లోక్ సభ యువజన కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ గా నియమిస్తూ అవకాశం కల్పించారు. ఈ అవకాశం ఇచ్చినందుకు పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డికి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, లోక్ సభ అభ్యర్థి బలరాం నాయక్, పీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డిలకు వినోద్ లోక్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి పనుల్లో వసతులు కరువు

**తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్తున్న కూలీలు**

**సౌకర్యాల లేమితో ఇక్కట్లు**

**నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు**



**వరంగల్ వాయిస్, రేగొండ :** గ్రామాలలో వలసలు తగ్గించి స్థానికంగా పని కల్పించాలనే లక్ష్యంతో గతంలో కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఉపాధి హామీ పనులు రేగొండ మండలంలో అసౌకర్యాల మధ్య కొనసాగుతున్నాయి. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది 45 నుంచి 48 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ప్రస్తుతం గ్రామాలకు దూరంగా ఉన్న చెరువుల్లో గుంతల్లో పూడిక తీసే పనులు కొనసాగుతున్నాయి. ఎర్రటి ఎండలో కష్టపడి చెమటోడ్చి పనిచేసిన వారికి కాసేపు సేద తీరడానికి కనీసం అందుబాటులో నీడలేని దుస్థితి నెలకొంది. వేసవి కాలం కావడంతో ఎండలు దంచి కొట్టడంతో ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశంలో మౌలిక వసతులు కరువయ్యాయి. భానుడు భగభగ మండుతుండడంతో కూలీలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనులు చేయాల్సి వస్తుంది. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో గతంలో ఉపాధి కూలీలకు వడదెబ్బ కొట్టి మృత్యువాత పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఉపాధి చట్టం ప్రకారం పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని నిబంధనలు ఉన్నప్పటికీ అవి ఏవీ కానరావడం లేదు. జీవనోపాధి కోసం మండుటెండల్లో ఉపాధి హామీ కూలీలకు వెళ్తున్నామని కూలీలు వాపోతున్నారు. ఇంత ఎండల్లో కూడా ఉపాధి పనులు చేస్తున్న రెండు మూడు నెలల నుంచి డబ్బులు రావడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పని ప్రదేశాలలో సకల వసతులు కల్పించి డబ్బులు ప్రతివారం పడేవిధంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని ఉపాధి కూలీలు కోరుతున్నారు..

### కూలీల్లో బినామీ పేర్లు..

ఉపాధిహామీ పథకం కొంత మందికి ఫీల్డ్ అసిస్టెంట్లకు వరంగా మారింది. గ్రామాల్లో వారికి నమ్మకస్థులైన పేర్లను రాయడం, వారు పనికి రాకున్నా, వచ్చినట్టు హాజరు వేస్తున్నారు. కూలీలకు వచ్చే డబ్బులో సగం పైసలు ఇచ్చి మిగతా మొత్తాన్ని ఫీల్డ్ అసిస్టెంట్లు తీసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు..

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని 27 డివిజన్ లోని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్లో వరంగల్ రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ లో కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకృష్ణ కాలనీ ఎల్బీఆర్ కాలనీ, స్టేషన్ రోడ్, పాత కూరగాయల మార్కెట్, గోవిందరాజుల గుట్ట, అబ్బని కుంట, యాకూబ్ పుర, దయానంద కాలనీ, రామ్ కి కాలనీలలో ఇంటింటికి తిరిగి వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ లో అభివృద్ధి జరుగుతుందని, ఒక మోడల్ రైల్వేస్టేషన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని తెలిపారు. వరంగల్ లోక్ సభ సభ్యురాలిగా కడియం కావ్యను ఎన్నుకున్నట్లయితే వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు అనేక వసతులు కల్పిస్తారని, వరంగల్ బస్టాండ్ ను తెలంగాణలోనే ఒక మోడల్ బస్టాండ్ గా నిర్మించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఒప్పించి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వందల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగలగాని రంజిత్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు గూడ శారద, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గూడ గోవర్ధన్, గుంధం సురేందర్, ఎండీ నహిమ ఫర్జానా, ఇనుముల విజయ, జహీరా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కేంద్రంలో మార్పు అవసరం

### కూరపాటి వెంకటనారాయణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారం చలాయించిన భారతీయ జనతా పార్టీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ 90 శాతం జనాభా ఉన్న బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా అణిచివేయడం జరిగిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మన్, ప్రముఖ ఆర్థిక సామాజికవేత్త ఆచార్య కూరపాటి వెంకటనారాయణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రత్న హోటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని మార్చిన ప్రజలకు కేంద్రంలో కూడా మార్పు కావాలనే నినాదంతో రెండు పేజీల కరపత్రం విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు తెలంగాణను ఏలుకొని, దోచుకుని రాష్ట్రానికి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పుల చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఓడించారు. కుటుంబ ఆధిపత్య, నియంతృత్వ దోపిడి పాలన కొనసాగించిన ప్రజా వ్యతిరేక పాలకులను లోకసభ ఎన్నికల్లో పాతాళ లోకములో బొంద పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలుపరచిన ఆర్థిక సామాజిక విధానాలు తిరోగమన దిశలో ఉన్నాయని ప్రొఫెసర్ కూరపాటి ఎద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వానికి మాత్రం గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, కార్పొరేట్ సంస్థలే ఆత్మీయులని,కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు పేద ప్రజలపై పన్నుల భారం మోపి దేశంలో వందలాది బిలియనీర్లను తయారుచేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని మార్చినట్టుగానే కేంద్రంలో కూడా ఈసారి ప్రభుత్వాన్ని మార్చడం ద్వారా మాత్రమే పేద ప్రజలకు ఆర్థిక సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని వెంకట్ నారాయణ హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల జేఏసీ వైస్ చైర్మన్, పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారం కొరకు మాత్రం బీసీలు, ఎస్సీలు,ఎస్టీలు (హిందువులు) కావాలి కానీ, ఓబీసీల బాగోగులు మాత్రం పట్టవన్నారు. నిత్యం బీసీల బిడ్డనని చెప్పుకుంటున్న మోడీ, బీసీలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎదుగుదలకు దోహదపడే కులగణన చేయకుండా పదేండ్లుగా ప్రజలను దగా చేశారని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో సామాజిక ఉద్యమకారుడు సోమ రామమూర్తి, బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర నాయకులు గునిగంటి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ దయాల సుధాకర్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీపీఐ(యూ) అభ్యర్థిని గెలిపించండి

## రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** మే 13న 4 వ విడుతన జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ భాగస్వామ్య పక్షంగా వరంగల్ లోక్ సభ స్థానానికి ఎంసీపీఐ(యు) అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామ్రేడ్ కొత్త పెల్లి సావిత్రి కంప్యూటర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు. ఎంసీపీఐ(యూ) వరంగల్ జిల్లా కార్యాలయం అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో గత పదేళ్లుగా పరిపాలన చేసిన నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా దేశ సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ దిగ్గజాలను బినామీలగా పెట్టుకొని దోపిడీ చేయడానికే సరిపోయిందని మండిపడ్డారు. ఈ వాస్తవాలను దేశ ప్రజలు గమనించ కుండా, దేశం లో ఒకే ఎన్నికలు, ఒకే భాష, ఒకే మతం అని, ఆచార వ్యవహారాలు, తిండి పై ఆంక్షలు పెట్టింది కాక, ప్రజా సమస్యలను పెడదోవ పట్టించి గ్యాస్, పెట్రోల్, డీజిల్, జీఎస్టీ పేరుతో, నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు అంటినా, నిరుద్యోగం విలయతాండవం చేసిన పట్టించు కోలేదని విమర్శించారు. పౌరసత్వ సవరణ చట్టం, సివిల్ కామన్ కోడ్, ముస్లిం ఇతర బలహీన వర్గాల రిజర్వేషన్లు రద్దు, బలవంతంగా హింది బాషా రుద్దు ప్రయత్నం చేయటం గతంలో ఎన్నడూ చూడని అసహనం తో కూడిన వైషమ్యాలు సృష్టించే పాలన బీజేపీ హాయాంలో జరిగిందన్నారు. మే 13 న జరిగే ఎన్నికల్లో బీజేపీని ప్రజలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం, బహుజన రాజ్యం కోసం మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం తో పని చేస్తున్న బహుజన లెఫ్ట్ ఫ్రంట్ లో భాగస్వామ్యం అయిన సీపీఐ (ఎంఎల్) రెడ్ స్టార్, ఎంఎల్ పీఐ ( రెడ్ ఫ్లాగ్) , బహుజన లెఫ్ట్ పార్టీ, బహుజన కమ్యూనిస్టు పార్టీ, ప్రజా పోరాట సమితి, వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా, సోషలిస్టు యూనిట్ సెంటర్ ఆఫ్ ఇండియా, ఆదివాసీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఇతర బహుజన సామాజిక ప్రజా సంఘాలు బలపరుస్తున్న ఎంసీపీఐ(యూ) వరంగల్ లోక్ సభ అభ్యర్థి కొత్తపెల్లి సావిత్రి కంప్యూటర్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ పోలిట్ బ్యూరో సభ్యుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి, అభ్యర్థి కొత్తపెల్లి సావిత్రి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, మంద రవి, రెడ్ స్టార్ రాష్ట్ర నాయకులు కుమారస్వామి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపు రావు, గడ్డం నాగార్జున, కర్ర రాజిరెడ్డి, జిల్లా నాయకులు ఎగ్గని మల్లిఖార్జున్, నగేష్, అప్పనపూరి నర్సయ్య పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్ ఫోర్స్ మెంట్ రంగల్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, వరంగల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏఈస్ శ్రీనివాసరెడ్డి, సీఐ నాగేశ్వరరావు, తొర్రూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎఈఎస్ ప్రవీణ్, డీటీఎఫ్ మహబూబాబాద్ సీఐ నీరజ హనుమకొండ, వరంగల్ పట్టణ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు సిబ్బందితో కలిసి పట్టణ కేంద్రంలోని అమర్ సింగ్ తండా, భీముని తండా, దుబ్బ తండా, సార తండా, మంగలి తండాలలో ఆరు టీములు దాడులు చేయగా 10 కేసులు నమోదైనట్లు తెలిపారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, 46 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని నాలుగు వేల తొమ్మిది వందల (4900)లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా 7.15 లీటర్ల బీరు బాటిళ్లను, ఒక టీవీఎస్ ఎక్సెల్ వెహికల్ ను స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను తొర్రూరు తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. తొర్రూర్, వరంగల్, హనుమకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి చూపు హస్తం వైపే

## కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, కాటారం :** ఈనెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికలలో ప్రజలందరి చూపు హస్తం గుర్తువైపే ఉందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వ్యాఖ్యానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని శాసనసభ నియోజకవర్గం పరిధిలోని కాటారం మండలం వీరాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం చేపట్టింది. ఈనెల 13న పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా కాటారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గురువారం కాటారం మండలం వీరపూర్ గ్రామపంచాయతీలో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపునకు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ క్లస్టర్ టీం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమినూరి ప్రభాకర్ రెడ్డి, ఉద్యమకారుల సంఘం నాయకులు బండం వసంత రెడ్డి, మాజీ సర్పంచ్ రఘువీర్, చీర్ల తిరుపతి, జావేద్ ఖాన్, దోమల సమ్మయ్య, బొమ్మన బాపిరెడ్డి పాల్గొన్నారు.

# బీసీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే



**వరంగల్ వాయిస్, కాజీపేట :** హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఫాతిమా నగర్ లో గల వైష్ణవి గ్రాండ్ హెూటల్ నందు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కేఆర్ నాగరాజ్, వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు బీసీ కుల సంఘాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపాలని కోరారు. రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత జూడో యాత్రలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ పలువురు సభ్యులతో కలిసి రాహుల్ గాంధీని కలిసి బీసీల సమస్యలను వివరించారు. బీసీ కుల జన గణన చేయాలని కోరగా రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా బీసీ కుల జనగణన చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి బీసీల సమస్యలపై వినతి పత్రం అందించగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. బీసీ హక్కుల సాధనకు అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని, బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని చెప్పారు. ఈ లోక్ సభ ఎన్నికలలో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు బీసీలు ఓట్లు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఏదునూరి రాజ మొగిలి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చు ఆనంద్, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మన శోభారాణి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, జిల్లా నాయకులు మారగోని భద్రయ్య గౌడ్, పద్మశాలి సంక్షేమ సంఘం నాయకులు వడ్నాల నరేందర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్ష్మి, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల్ల కృష్ణమూర్తి యాదవ్, జిల్లా నాయకులు రమేష్ యాదవ్, గౌడ సంఘం రాష్ట్ర సమన్వయ కమిటీ కార్యదర్శి భీమగోని యాదగిరి గౌడ్, 500 మంది బీసీ, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మోడీని కలవడం గొప్ప అనుభూతి

## బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని వరంగల్ లో విశాల జన సభ వేదిక ఆహ్వానించే అవకాశం కల్గడం పట్ల బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఓరుగల్లు రుద్రమ్మ, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# తాటికొండ రవికిరణ్..



**వరంగల్ వాయిస్, భూపాపల్లి :** ప్రధాని నరేంద్రమోడీ వరంగల్ పర్యటన సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ తాటికొండ రవికిరణ్ మోడీకి తిరుగు ప్రయాణంలో వీడ్కోలు పలికారు. ఈ అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డికి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డికి, హనుమకొండ కొండా జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ లోక్ సభ కోర్ కమిటీ సభ్యులకు రవికిరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధానిని కలవడం నా అదృష్టం

## కట్కూరి అశోక్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** తన 20 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డికి జీవితంలో మరిచిపోలేని అనుభూతి ఎదురైంది. బుధవారం రాజన్న సిరిసిల్లలో జరిగిన భారీ బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరవగా హెలిప్యాడ్ రిసీవింగ్ సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని స్వాగతించేందుకు కట్కూరి అశోక్ రెడ్డికి అవకాశం కలిగింది. ఈ విషయం తెలవగానే ఆనందపడ్డ అశోక్ రెడ్డి హెలిపాడ్ రీసింగ్ సమయంలో ప్రధానమంత్రికి చేతులు జోడించి స్వాగతించిన తీరును మరిచిపోలేనని సంతోషం వ్యక్తం చేస్తున్నాడు.

# బీజేపీ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, కాటారం :** పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం ఎన్నికల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గురువారం కాటారం మండలంలోని విలాసాగర్ లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బూత్ నెంబర్ 157లో బూత్ అధ్యక్షుడు జోడు రాజు ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ గెలుపు లక్ష్యంగా నరేంద్ర మోడీని మళ్లీ ప్రధాని చేయాలనే సంకల్పంతో ఇంటింటా కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి, మండల నాయకులు పూసాల రాజేంద్రప్రసాద్, డోలీ అర్జయ్య, బొంతల రవి, జిల్లెల్ల శ్రీశైలం, ఆత్మకూరు స్వామి యాదవ్, మంత్రి సునీల్, విలాస్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

# విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి






మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే హీరో హీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ.. ఎమోషన్స్‌తో మిమ్మల్ని షాక్‌కు గురి చేసే ఇంటెన్స్ టేల్ త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో లంకల రత్నగా కనిపించబోతున్నట్టు చేతిలో కత్తిపట్టుకున్న బ్యాక్ లుక్ స్టిల్ ద్వారా తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా బ్యాడ్ సాంగ్ అప్‌డేట్ అందించారు. మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న పోస్టర్.. సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌తో హైప్ పెంచేస్తున్నారు. ఈ మూవీలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. విశ్వక్‌సేన్ మరోవైపు వీ10లో కూడా నటిస్తుండగా.. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# జాన్వీ పెళ్లి తిరుపతిలోనే

## అంటూ.. నెటిజన్ల పోస్టులు



## మీ ఇష్టమేనా అంటూ రిప్లై ఇస్తూ.. రూమర్స్‌కు చెక్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన వివాహానికి సంబంధించి నెటిజన్ పెట్టిన పోస్ట్‌ను ఖండించారు. దీంతో మరోసారి ఆమె పేరు ట్రెండింగ్‌లోకి వచ్చింది.'జాన్వీ కపూర్ పెళ్లి తిరుపతిలో జరుగనుంది. బంగారు రంగు శారీ కట్టుకోనున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా చెప్పారు' అని ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ పెట్టారు. దీనికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై ఇచ్చారు. ఇక ఈ పోస్ట్‌కు అభిమానులు కూడా సరదాగా కామెంట్స్ పెడుతున్నారు. 'మీకు కూడా తెలియకుండా మీ పెళ్లి చేసేస్తున్నారు' అని ఒకరు అనగా.. 'మీరు పెళ్లి చేసుకునే వరకు వీళ్లు ప్రశాంతంగా ఉండేలా లేరు' అంటూ కామెంట్ చేశారు. కొంతకాలంగా జాన్వీ ప్రేమ వ్యవహారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే మనవడు శిఖర్‌తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో పాల్గొన్న జాన్వీ తన ఫోన్‌లో స్పీడ్ డయల్ లిస్ట్ నంబర్లను ప్రస్తావిస్తూ.. తన తండ్రి, చెల్లి, శిఖర్ పేర్లు చెప్పారు. దీంతో ఈ రూమర్స్‌కు బలం చేకూరింది. అలాగే 'మైదాన్' సినిమా ప్రీమియర్ షోలో ఆమె 'శిఖు' (శిఖర్ పహాడియా) అనే లోగో ఉన్న నెక్లెస్ వేసుకువచ్చారు. ఆ ఫొటోలు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీంతో వీళ్లిద్దరిపై బాలీవుడ్ మీడియాలో పెళ్లి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సినిమాల విషయానికొస్తే.. 'దేవర'తో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామాఇది. అక్టోబర్ 10న మొదటి భాగం ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు రామ్ చరణ్-బుచ్చిబాబుల కాంబోలో రానున్న సినిమాలోనూ జాన్వీ నటిస్తున్నారు. త్వరలోనే దీని షూటింగ్ మొదలుకానుంది.






# బర్త్‌డే.. విషెస్ చెప్పిన తండేల్ టీమ్

సహజమైన నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తున్న కథానాయిక... సాయిపల్లవి. 'తండేల్'లో బుజ్జితల్లిగా సందడి చేయనుంది. కథానాయకుడు నాగచైతన్య జాలరి పాత్రలో కనిపిస్తే... సాయిపల్లవి ఆయనతో కలిసి అల్లరి చేయనుంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు. ఈ సందర్భంగా బుధవారం 'తండేల్'లోని ఆమె లుక్‌ని విడుదల చేశారు. సాగర తీరాన కూర్చుని నవ్వుతూ ఫోన్‌లో మాట్లాడుతున్న ఆ లుక్ ఎంతో ఆహ్లాదాన్ని పంచుతోంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు ప్రత్యేకంగా ఓ వీడియోని విడుదల చేస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. చందూ మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. బన్నీ వాస్ నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులు. దేవిశ్రీప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్నారు.

# 31న విడుదల




యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న చిత్రం 'భజే వాయు వేగం' రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 31న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించగా.. 'హ్యాపీ డేస్' ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వంలో ఈ సినిమాకు అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన టీజర్, లిరికల్ సాంగ్ మంచి స్పందనను రాబట్టుకోవడమే కాకుండా.. సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యేలా చేశాయి. బిగ్ స్క్రీన్స్ మీద ఈ సినిమాను చూడాలనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో ఏర్పడుతోంది. గురువారం ఉదయం 9.09 నిమిషాలకు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'సెట్ అయ్యిందే'ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్‌గా వదిలిన ఈ సాంగ్ ప్రోమోకు శ్రోతలను అలరించిన విషయం తెలిసిందే. తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రానికి రధన్ సంగీతం అందిస్తున్నారు.

# మన వరంగల్ అభివృద్ధి..
# మన ఓటుతోనే సాధ్యం

**భవిష్యత్తు కోసం రూపొందించిన ప్రణాళిక**

**మీట్ ది ప్రెస్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మన వరంగల్ అభివృద్ధి..మన ఓటుతోనే సాధ్యం అనే నినాదంతో ప్రజల ముందుకు పోతున్నట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ప్రకటించారు. ఇది వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తను రూపొందించుకున్న ప్రణాళిక అంటూ చెప్పుకొచ్చారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కడియం కావ్య వరంగల్ అభివృద్ధిపై తన ప్రణాళికను వివరించారు. వచ్చే ఐదేళ్లలో వరంగల్ పార్లమెంట్ ప్రాంత అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పనిచేస్తానని ప్రకటించారు. ప్రతి పనిలో ప్రజలను భాగస్వామ్యం చేసి, పూర్తి పారదర్శకత పాటిస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్, వరంగల్, భూపాలపల్లి నేషనల్ హైవేను ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించి, సబ్సిడీల ద్వారా పరిశ్రమలు నెలకొల్పడానికి కృషి చేస్తానన్నారు. కావాల్సినంత నీరు, బొగ్గు అందుబాటులో ఉన్నందున భవిష్యత్తులో వరంగల్ ప్రాంతంలో పరిశ్రమలకు అనువైన స్థలాలను గుర్తించి, పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రైతుల పొలాలకు నీళ్లు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానన్నారు. శ్రీరామ్ సాగర్ మొదటి, రెండవ దశ, దేవాదుల ఎత్తిపోతల, కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువుల ద్వారా వరంగల్ పార్లమెంటులోని ప్రతి గ్రామాన్ని సస్యశ్యామలం చేసే అవకాశం ఉందన్నారు. ఈక్రమంలో దేవాదుల మూడోదశ పనులు, దేవాదుల కాలువలకు మరమ్మతులు చేయించి ప్రతి ఎకరాకు నీళ్లు అందించే కార్యక్రమం చేపడతానన్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశ కూడలి అయిన కాజీపేట జంక్షన్ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని, తద్వారా వరంగల్ నుంచి ఇతర ప్రాంతాలకు ఎయిర్ సర్వీసులు లభిస్తాయన్నారు. కాకతీయ మెగా లెదర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ పార్కులో మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఇక్కడి మహిళలకు గార్మెంట్ తయారీలో శిక్షణ ఇప్పించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. వరంగల్ కు ఐటీ కంపెనీలను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించుటకు కృషి చేస్తానన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ పార్కులో మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సమగ్రాభివృద్ధికి కృషి..

వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓఆర్ ఆర్, తాగునీరు, రోడ్డు రవాణా, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతానని కడియం కావ్య హామీ ఇచ్చారు. నియోజవర్గంలోని ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమం అందేలా ప్రత్యేకంగా దృష్టి సారిస్తానన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణకు బీజేపీ పన్నుతున్న కుట్రలను అడ్డుకుంటానన్నారు. సింగరేణి స్వతంత్ర ప్రతిపత్తి కొనసాగేందుకు కార్మికుల పక్షాన పోరాడుతానని, ఉద్యమ భాగస్వామిగా క్రియాశీల పాత్ర పోషిస్తానన్నారు. విద్య, వైద్యపరంగా బాలికలు, మహిళలు, గర్భిణిలు, దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తానని, గత పదేండ్లుగా కడియం ఫౌండేషన్ సంస్థ ద్వారా వీరికి అనేక సేవలు అందించానని గుర్తు చేశారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో..

ఒక దళిత మహిళగా, ఒక వైద్యురాలిగా, సమాజ సేవకురాలిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మీ ముందు ఎన్నికల బరిలో నిలిచానన్నారు. పార్లమెంటులో మీ గొంతుకగా, మన ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కడియం కావ్య ప్రకటించారు. మీకు నిత్యం అందుబాటులో ఉంటూ మీ కుటుంబ సభ్యురాలిగా సేవ చేస్తానన్నారు. మీ విలువైన సలహాలు, సూచనలు, అభిప్రాయాలతో వరంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నిలుపుతానని వెల్లడించారు. మీరు నన్ను ఆశీర్వదించి, అవకాశం ఇస్తే సమగ్ర అభివృద్ధి కార్యాచరణతో ముందుకువెళ్తానని ప్రకటించారు. ఈ జిల్లా ఆడబిడ్డగా నిండు మనసుతో తనను ఆశీర్వదించి.. మీ అమూల్యమైన ఓటును 'హస్తం' గుర్తుకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ బొల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, ప్రతినిధులు లెనిన్, మెండు రవీందర్ తదితరులు పాల్గొన్నారు





# బీజేపీకి బుద్ధి చెప్పాలి..

**ప్రజా పాలనకు స్వాగతం పలకాలి**

**వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** లోక్ సభ ఎన్నికల్లో నియంత భారతీయ జనతా పార్టీకి బుద్ధి చెప్పాలని..ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ కు స్వాగతం పలకాలని వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలం రాంపూర్, కడిపికొండ గ్రామాల్లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజుతో కలసి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. హన్మకొండ పాతిమ నగర్, వైష్ణవిగ్రాండ్ హోటల్ లో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమ్మేళనంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుతో కలిసి కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భగా మహిళలు మంగళ హారతులు, బతుకమ్మలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రజలు ఒక దొంగను తరిమికొట్టి ఒక పోలీసుని తెచ్చుకున్నారన్నారు. వర్ధన్నపేట అభివృద్ధిని పక్కన బెట్టి భూకబ్జాలపై దృష్టి పెట్టిన అరూరికి మరోసారి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే మతతత్వం పెరిగిపోతుందని, సామాన్యులు జీవించే పరిస్థితి లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.



# అంగరంగ వైభవంగా శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల..

**కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రసిద్ధి గాంచిన వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి శ్రీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఉదయం గణపతి సేవ, సాయంకాలం శ్రీ సుబ్రమణ్య సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆశిష్కరించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.



# బీఆర్ఎస్‌లోనే ముస్లింలకు ప్రాధాన్యం

**మాజీ హోంమంత్రి మహ్మద్ అలీ**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ముస్లింలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని మాజీ హోంమంత్రి మహ్మద్ అలీ అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జిల్లా పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో ముస్లిం మైనారిటీ, సిక్కులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ హోం మినిస్టర్ మహ్మద్ అలీ, వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ హోంమంత్రి మహ్మద్ అలీ మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని, ముస్లింలలో వివాహాలు చేసుకున్న నిరుపేద వారికి షాదీముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందచేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. రంజాన్ పండుగకు ముస్లింలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. మసీదులలో ఉండే ఇమామ్ లకు వేతనం ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ముస్లింలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ప్రధాని మోడీ, రేవంత్ రెడ్డిలు ఒక్కటేనని అన్నారు. వరంగల్ లోక్ సభ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ నిఖార్సైన ఉద్యమ కారుడు, నీతి మంతుడు అన్నారు. ముస్లింలంతా కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నయీం, సాధిక్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com